ప్రజాశక్తి
మంగళవారం 27 ఆగస్టు 2024 5
శ్రీ సత్యసాయి



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



మడకశిర మండలంలోని నీలకంఠాపురంలో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు

జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద ఉట్టికొట్టే ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో యువత సంబరంగా పాల్గొంది. ఇక చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల ధర ఖరారు

◆నేటి నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలు ◆ఏర్పాట్లు చేసిన అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎట్టకేలకు ప్రత్యామ్నాయ విత్తనాల ధరాను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభించనుంది. ఆగస్టులో ఇప్పటికే పదును అయిన సమయంలో ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వలేదని ప్రజాశక్తిలో కథనం ఇచ్చింది. దీనికి వ్యవసాయ శాఖ స్పందించి విత్తన పంపిణీకి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వమూ విత్తన ధరలతోపాటు, ఏ రైతుకు ఎంత విత్తనమివ్వాలన్నది నిర్ణయించింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో జులై నెలలో వర్షాభావంతో అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగవలేదు. 5.54 లక్షల ఎకరాలు ఖాళీగా ఉంది. ప్రత్యామ్నాయ విత్తనాలను ఇందులో విత్తుకునేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యామ్నాయం కింద సజ్జ, జొన్న, కొర్రలు, పెసలు, మినుపులు 27,907 క్వింటాళ్లను 80 శాతం సబ్సిడీతో ఇవ్వాలని నిర్ణయించింది.



ఏ రైతుకు ఎంత

ప్రత్యామ్నాయ విత్తనాలను ఏ రైతుకు ఎంతన్నది నిర్ణయించింది. మినుములు, పెసలు నాలుగు కిలోల ప్యాకెట్లు ఇవ్వనున్నారు. అర ఎకరంలోపు భూమి ఉన్న రైతుకు ఒక ప్యాకెట్ ఇస్తారు. అపైన ఎకరంలోపు ఉంటే రెండు ప్యాకెట్లు, ఒకటిన్నర ఎకరంలోపు ఉంటే మూడు ప్యాకెట్లు, రెండు ఎకరాల వరకుంటే నాలుగు ప్యాకెట్లు, రెండున్నర ఎకరాల్లోపుంటే ఐదు, మూడు ఎకరాల్లోపు ఉంటే ఆరు, మూడున్నర ఎకరాలోపు ఉంటే ఏడు, నాలుగు ఎకరాల్లోపుంటే ఎనిమిది, నాలుగున్నర ఎకరాల్లోపుంటే తొమ్మిది, ఐదు ఎకరాల్లోపుంటే పది ప్యాకెట్లు ఇస్తారు. అదే రకంగా కొర్రలు రెండు కిలోల ప్యాకెట్లు ఒకటి నుంచి గరిష్ఠంగా ఐదు ప్యాకెట్లు ఇస్తారు. జొన్నలు మూడు కిలో ఒక ప్యాకెట్ చొప్పున ఉంటాయి. ఒక ప్యాకెట్ నుంచి ఐదు ప్యాకెట్లు గరిష్ఠంగా ఇస్తారు. సజ్జలు ఒకటిన్నర కిలో ప్యాకెట్ ఉంటాయి. ఇవి కూడా ఒకటి నుంచి గరిష్ఠంగా ఐదు ఇస్తారు.

సబ్సిడీ ధరలు ఇలా

ప్రత్యామ్నాయ విత్తనాల సబ్సిడీ ధరలనూ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు పెసలు పూర్తి ధర కిలో రూ.130 కాగా 80 శాతం సబ్సీడీ కింద రూ.104 పోనూ రైతుకు కిలోకు రూ.26 చొప్పున చెల్లించాలి. మినుములు పూర్తి ధర కిలో రూ.140 కాగా, సబ్సిడీ రూ.112 ఉంది. రైతుకు కిలో 28తో ఇస్తారు. కొర్రలు కిలో పూర్తి ధర రూ.87.40 కాగా, సబ్సిడీ రూ.69.92 పోనూ రైతుకు రూ.17.82కు అందజేస్తారు. హైబ్రీడ్ రకం జొన్న మూడు కిలోల ప్యాకెట్ ధర రూ.700 కాగా, సబ్సిడీ రూ.560 పోనూ రూ.140కు అందజేస్తారు. పెన్నా, ప్రియ జొన్న రకాలు మాత్రం మూడు కిలోల ప్యాకెట్ ధర రూ.650 కాగా సబ్సిడీ రూ.50 పోనూ, రూ.125 రైతు చెల్లించాల్సి ఉంటుంది. సజ్జలో తారా, మాయ రకాలు పూర్తి ధర ఒకటిన్న కిలో ప్యాకెట్ ధర రూ.370 కాగా సబ్సిడీ 296 పోనూ రైతుకు రూ.74 చెల్లించి ఉంది. సజ్జ పెన్నా, ప్రియ రకాలు మూడు కిలోల ప్యాకెట్ రూ.385కుగానూ రూ.308 సబ్సిడీ రైతుకు రూ.77కి అందజేస్తారు. ఈ విత్తనాలు అవసరమైన రైతులు మంగళవారం నుంచి తమ పేర్లు నమోదు చేసుకునేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేశారు.

భూ నిర్వాసితుల కోసం పోరాటం

నేడు పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వంటావార్పు

సిపిఎం జిల్లా కార్యదర్శి, ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్




ఎం.ఇంతియాజ్

పెనుకొండ డివిజన్ పరిధిలోని పాలసముద్రం, చిన్న బాబాయ్య పల్లి, కావేటి నాగేపల్లి గ్రామాలకు చెందిన నాసన్, బెల్ భూ నిర్వాసితులకు పూర్తి స్థాయి పరిహారం అందించి న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం నుంచి 48 గంటల పాటు వంటా వార్పుతో నిరసన చేపట్టనున్నట్లు తెలియజేశారు. సోమవారం నాడు పెనుకొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గత పది రోజుల క్రితమే సంబంధిత అధికారులను కోరామన్నారు. అయినా వారి నుంచి స్పందన లేదన్నారు. దీంతో బాధితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో పోరాటానికి శ్రీకారం చుట్టామన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు ఇవ్వాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని నిరసనలు, పోరాటాలు చేసినా అధికారుల్లో చలనం లేకపోవడం విచాకరం అన్నారు. పాలక ప్రభుత్వాలు నాసన్, బెల్ సంస్థలను స్థాపించి అభివద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్పా క్షేత్ర స్థాయిలో నిర్వాసిత రైతుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. భూములిచ్చిన రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వారిని ఏప్రభుత్వాలూ పట్టించుకోవడం లేదన్నారు. నిర్వాసితుల పక్షాన సిపిఎం ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నేటి నుంచి 48 గంటల పాటు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వంటా వార్పు కార్యక్రమం చేపడతామన్నారు. మొదటి ప్రారంభం కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ హాజరవుతారని తెలియజేశారు. జిల్లాలోని నిర్వాసిత రైతులందరూ ఈ నిరసన కార్యక్రమాల్లో పొల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు, రేపు ఎమ్మెల్యే నియోజకవర్గ పర్యటన

ప్రజాశక్తి-మడకశిర



ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మంగళ, బుధవారాల్లో నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొం టారని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి రవికుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో తాగునీటి పైపులైన్ల లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయించేందుకు వీలు గా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఎంపిడిఒల ఆధ్వర్యంలో మండల, గ్రామస్థాయి అధికారులను సమన్వయం చేస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీలో రెండు రోజుల్లో ఈ కార్యక్రమం పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపిడిఒలకు ఎమ్మెల్యే సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఈఓఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పం చులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనాలని తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు రొళ్ల మండలంలోని రత్నగిరి, గుడ్డు గుర్కి గ్రామాల్లో దెబ్బతిన్న పైపులైన్లను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి పర్యటిస్తారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి

ఒపిఎస్ అమలు చేయాల్సిందే

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాతపెన్షన్ స్కీం తప్ప మరే ఇతర పెన్సన్ స్కీములు వద్దని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఇప్పటిదాకా అమలు చేస్తామని చెబుతున్న గ్యారెంటీ పెన్షన్ స్కీం(జీపీఎస్) విధానం మాదిరిగానే ఉన్న పెన్షన్ స్కీంను కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ స్కీంను (యూపీఎస్) పేరిట దేశవ్యాప్తంగా అమలు చేయడానికి పూనుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూపీఎస్ అమలు చేయడం వల్ల ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అదనంగా వనగూరే ప్రయోజనం ఏమీలేదని అన్నారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్స్ (సీపీఎస్), గ్యారెంటీ పెన్షన్ స్కీం(జీపీఎస్)ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తానంటున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీం(యూపీఎస్) విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధాయయులకు పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, అమర్‌నారాయణరెడ్డి, లక్ష్మయ్య, సకలచంద్రశేఖర్, రామాంజినేయులు, సాయిగణేశ్, ఆదిరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

27న జాబ్‌మేళా

ప్రజాశక్తి - బత్తలపల్లి

అనంతపురంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐలో ఈనెల 27న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ రామమ్మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంకు చెందిన అమరరాజా ఎనెర్జీ. మొబిలిటి లిమిటెడ్ కంపెనీలో టెక్నిషియన్లను ఎంపిక చేసుకునే నిమిత్తం సంబంధిత అధికారులు ఈ జాబ్‌మేళాకు హాజరవుతున్నారన్నారు. ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు ఈ జాబ్‌మేళాకు హాజరు కావచ్చునన్నారు. ఐటిఐ చివరి సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారు కూడా హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సదుపాయాలతో పాటు రూ.14వేలు వేతనం అందజేస్తారన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యేవారు తమ బయోడేటాతో పాటు అన్ని సర్టిఫికెట్లు తీసుకొని రావాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దొడగట్టలో తాగునీటి ఇబ్బందులు

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని దొడగట్ట గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైంది. మదర్ ప్లాంట్ నుంచి ట్యాంకుల ద్వారా నీరు తీసుకొచ్చి గ్రామంలోని ట్యాంకుల ద్వారా సరఫరా చేయకుండా నేరుగా వీధుల్లో ట్యాంకర్ నిలిపి బిందెలు, క్యాన్లకు నింపుతున్నారు. దీంతో ఆ సమయంలో పనులకు వెళ్లిన తాగేనీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విధి లేని పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లి సొంత ఖర్చులతో తాగునీరు తెచ్చుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ద్విచక్ర వాహనాలపై నీరు తెచ్చుకుంటున్న దొడగట్ట గ్రామస్తులు

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా?

నీటిమడుగులో 33 కెవి విద్యుత్ స్తంభం.. ఫిర్యాదు చేసినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-హిందూపురం



33 కెవి విద్యుత్ స్తంభం చుట్టూ చేరిన నీరు, పెరిగిన ముళ్లపొదలు

ప్రమాదమని తెలిసినప్పటికీ నీటి మడుగులో ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ కలిగిన విద్యుత్ స్తంభాన్ని అటు మున్సిపల్, ఇటు విద్యుత్ శాఖ పట్టించుకోవడం లేదు. అనుకోకుండా విద్యుత్ స్తంభం వాలిపోతే పెద్ద ప్రమాదం సంభవించడంతో పాటు పట్టణంతో పాటు రూరల్ ప్రాంతాలలో గ్రామాలు, పారిశ్రామిక వాడకు ఒక్కసారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంది. పట్టణంలోని 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ గోడకు ఆనుకుని వైద్యులు జక్కా నరేంద్ర కుమార్ నిర్వహిస్తున్న విజయ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏపుగా గడ్డి, ముళ్లకంపల చెట్లు పెరిగాయి. అదే స్థలంలో పందులు ఆవాసాలుగా ఏర్పాటు చేసుకుని ఆ ప్రాంతాన్ని గుంతల మయం చేశాయి. దీంతో గడిచిన వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు అక్కడకు చేరింది. ఈ నీటిలో ఉన్న విద్యుత్‌స్తంభం ఏమాత్రం పక్కకు వాలినా పెద్ద ప్రమాదమే సంభవించే ప్రమాదం ఉంది.ఈ ప్రాంతం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి- 2 అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాల పక్కనే ఉన్నప్పటికీ ఆ శాఖ అధికారులు తమకెందుకులే అన్న నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. ముళ్ల కంపలు పెరిగి దోమల ఆవాసాలుగా ఆ ప్రాంతం మారింది. ఈ ప్రాంత పట్టణ ఉప ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నవీన్ కుమార్ సమస్యను వివరిస్తూ అధికారికంగా జులై 9వ తేదీన మున్సిపల్ కమిషనర్ కు లేఖ రాశారు. స్పందించాల్సిన మున్సిపల్ కమిషనర్ ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ స్థలంతో పాటు పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న ఖాళీ స్థలాలలో విపరీతంగా గడ్డి పెరగడంతో పాటు ముళ్ల కంపల చెట్లు విపరీతంగా పెరిగాయి. ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న శానిటేషన్ సెక్రటరీలు వీటిని గుర్తించి ఆయా ఖాళీ జాగాలలో పెరిగిన గడ్డి మొక్కలతో పాటు ముళ్ల కంపల చెట్లను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

నేత్రపర్వంగా వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని సుప్రసిద్ధ దేవాలయాల్లో ఒక్కటైన శ్రీ కష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సోమవారం వేణుగోపాల స్వామి బ్రహ్మ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. తెల్లవారుజాము నుంచి దేవాలయంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు, సుప్రభాత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రాకారోత్సవం చేపట్టారు. దీనికి తోడు యాదవ మహిళలు బియ్యం పిండి, బెల్లంతో తయారు చేసిన సెరిమిడిని ప్రత్యేకంగా అలంకరించుకుని ఊరేగింపుగా దేవాలయం చేరుకుని స్వామివారికి హారతులు ఇచ్చారు. 11 గంటల సమయంలో దేవాలయం ఆవరణలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి తిరుకల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రథ సంప్రోక్షణ, హోమాలను వేద పండితులు నిర్వహించారు. అనంతరం రథాన్ని అలంకరణ చేసి స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ పురవీధులో రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ కమిటీతో పాటు వివిధ యువజన సంఘాలు పాల్గొన్నాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వేద పార్టీల నాయకులతో పాటు పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నిరుపయోగంగా వాటర్ ప్లాంట్లు

ప్రజాశక్తి-అమరాపురం

ప్రజలకు శుద్ధిచేసిన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో మండలంలోని పలు గ్రామ పంచాయతీ కేంద్రాల్లో గత టిడిపి ప్రభుత్వ హయాంలో 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పేరుతో ఆర్ఒ ప్లాంట్లను ప్రారంభించారు. వాటిని గత ఐదేళ్లలో నిర్లక్ష్యం చేయడంతో నిరుపయోగంగా మారాయి. అమరాపురం, హేమావతి, మద్దనకుంట, హలుకురు, గౌడనకుంట, తదితర గ్రామాల్లో ఆర్ఒ ప్లాంట్లు నిరుపయోగంగా పడిఉన్నాయి. అలాగే ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో బసవనపల్లి, వలస, తదితర గ్రామాల్లో ఆర్ఒ ప్లాంట్లు ఏర్పాటు చేసినా సక్రమంగా నిర్వహణ చేయకపోవడంతో మరమ్మతులకు గురయ్యాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఆర్ఒ ప్లాంట్ల మరమ్మతులు చేపట్టి శుద్ధి చేసిన తాగునీరు అందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మద్దనకుంట గ్రామంలో మూత బడిన ఎన్టీఆర్ సుజల స్రవంతి ఆర్ఒ ప్లాంట్

సత్యసాయి నీటి పథకం కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

తమ సమస్యల పరిష్కారం కోసం సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు సోమవారం వినూత్న నిరసనకు దిగారు. మండల పరిధిలోని వంగపేరు పంప్ హౌస్ వద్ద సోమవారం ఉదయం నుండి నల్ల రిబ్బన్ కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాము, శ్రీనివాసులు శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 532 మంది కార్మికులు ప్రాజెక్టులో పని చేస్తున్నారని వారికి ఆరు నెలలుగా వేతనాలు అందకపోతే వారు జీవనం ఎలా సాగించగలరని ప్రశ్నించారు. కుటుంబ పోషణ కోసం చేసిన అప్పులు చెల్లించలేకపోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22వ తేదీ నుండి నిరవధిక సమ్మెను చేపట్టామని నేటికీ అధికారుల్లో చలనం లేదనివాపోయారు. గతంలో మాదిరిగా సత్య సాయి వాటర్ వర్క్సలో పనులు జరగలేదని, పంపు హౌస్‌లో మోటర్లు మరమ్మతుకు గురి అయితే వాటిని పట్టించుకునే నాథుడు కూడా కరువయ్యారని అన్నారు. తెలిపారు. క్యూసీ, క్యూ ఏ నివేదిక తెప్పించుకొని ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి నీటి సరఫరా కు గతంలో ఎంత సొమ్మును చెల్లించారో చూడాలన్నారు. ఉమ్మడి జిల్లాల్లో 85 లక్షల రూపాయల ఖర్చుతోనే నీటి పథకం నడపాలని క్యూసి అధికారులు చెప్పడం జరిగిందని, అదే అధికారి గతంలో డీఈ గా ఉన్నప్పుడు రూ.2.10 కోట్ల నిధులు ఎలా డ్రా చేశారని వారు ప్రశ్నించారు. ఇదే అధికారి క్యూ సి అయిన తర్వాత రూ. 85 లక్షలకు ఎలా కుదిస్తారని వారు నిలదీశారు. గతంలో చెల్లించిన సొమ్ము ఎలా రికవరీ చేస్తారో తెలపాలని క్యూసి రిపోర్ట్‌ను వెంటనే రద్దుచేసి గతంలో ఏ విధంగా సత్యసాయి కార్మికులకు ఎలా చెల్లించారో అదేవిధంగా చెల్లించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని ప్రజలకు సరిగా సత్యసాయి నీటి పథకం నీరు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు



ప్రతిజ్ఞ చేయిస్తున్న కరాటే మాస్టర్

కరాటే విద్యార్థులతో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోకరాటే మాస్టర్ షాకీర్ ఆధ్వర్యంలో కరాటే, స్కయ్ మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులతో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడం చురుకైన జీవనశైలిని పెంపొందించుకోవడం శారీరక దృఢత్వం ఏర్పరచుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సీనియర్ క్రీడాకారులు, శిక్షకులు చాందిని, అలిహి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

మండలంలోని రావులచెరువు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం గ్రామంలోని ఎస్సీకాలనీలో పర్యటించారు. కాలనీ ప్రజలు విద్యుత్ తీగలకు చెట్లు కర్రలు మీద నుంచి తీసుకున్న దృశ్యాలను గమనించారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని మార్పురి వాండ్లపల్లిలో సోమవారం ఉచిత గర్భ కోశ చికిత్సశిబిరాన్ని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఎ అనంతపురం జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ టివి.సుధాకర్, పశువైద్యాధికారి హరినాథ్ రెడ్డి, విజయ్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి నియోజకవర్గ వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కదిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేస్తున్న వడ్డే ఓబన్న విగ్రహ నిర్మాణానికి వైసిపి రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్. బత్తల హరిప్రసాద్ విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు రూ.1.20 లక్షలను అందజేశారు.

సిఐని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువు ఆఫ్ గ్రేడ్ సిఐగా ఇందిర ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎంపీపీ భర్త రెడ్డప్ప రెడ్డి, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, టౌన్ కన్వీనర్ ముద్దల భాస్కర్ తదితరులు సిఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండలంలో కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెయింటర్ గిరిబాబు, కేశవ, సుబ్బారావు, మనోహర్, ఆదినారాయణ, రాము, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చేనేత పరిశ్రమలో రాబందులు'

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

చేనేత పరిశ్రమను కాపాడాల్సిన ఆ నేతన్నలే అక్రమార్గంలో పయనిస్తూ వాటిని నిర్వీర్యం చేస్తున్నారని అలాంటి రాబంధులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమధు, చేనేత కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శివెంకటనారాయణ కోరారు. ఈ మేరకు వారు సిపిఐ స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అత్యంత టెక్నాలజీగల పవర్‌లూమ్స్‌ను ఏర్పాటుచేసుకుని విచ్చలవిడిగా ఉత్పత్తులు నిర్వహిస్తూ తోటి నేతన్నల కడుపు కొడుతున్నారన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల ఇప్పటికే చితికిపోయిన పరిశ్రమ పూర్తిగా నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడనుందన్నారు. ఇలాంటి అక్రమాలు అరికట్టడానికి తిరుపతిలో ఉన్న ఎన్‌ఫోర్స్ కార్యాలయాన్ని ధర్మవరంలో ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమకు కంతకులుగా మారిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు రాష్ట్ర హ్యాండ్లూమ్ కమిషనర్‌ను కలవడానికి విజయవాడ బయలుదేరుతున్నామన్నారు.

యథేచ్ఛగా ఎర్రమట్టి తరలింపు



ఇటాచీతో మట్టిని తవ్వుతున్న దృశ్యం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పరిసర ప్రాంతాల్లోని సున్నపు గుట్ట తండా ,కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి సమీపాన, గాండ్లపెంట మండలం వీరన్నగట్టపల్లి గ్రామ శివార్లలోని గుట్టలు నుండి సహజ సంపదను కొందరు స్వార్థపరులు యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు స్వార్థపరులు కొండలు గుట్టలను కబంధ హస్తాలతో కబళించి రోజుకు వందల సంఖ్యలో ఎర్రమట్టిని తరలిస్తున్నారు. వాణిజ్య సముదాయాలకు ప్లాట్లు వేసేందుకు మట్టిని తరలిస్తున్నారని పోలీసులకు, రెవెన్యూ అధికారులకు

చోద్యం చూస్తున్న అధికారులు

గ్రామస్తులు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవటం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి. కొందరు అధికారులు అయితే మరింత ముందుకు వెళ్లిపలానా వారు మీరు మట్టి తరలిస్తున్నట్లు ఫిర్యాదు చేశారని మట్టిమాఫియాకు సమాచారం ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సహజవనరుల పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అధికారులు స్వార్థ పరులుకు సహకరించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి సహజ వనరులను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని మట్టి మాఫియాకి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు ఫిర్యాదు : మట్టి మాఫియా కొండగుట్టలను సైతం వదలకుండా మట్టిని తరలిస్తోందని దీంతో తమ గ్రామాలకు వెళ్లే రోడ్లు సైతం దెబ్బతింటున్నాయని వెంటనే మట్టి మాఫియాను అరికట్టాలని గాండ్లపెంట మండల వాసులు స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించారు. మట్టి మాఫియాకు చెందిన టిప్పర్లు రోజుకు వందల సంఖ్యలో తిరగడంతో రహదారి సైతం దెబ్బతింటోందని వాపోయారు. స్పందించిన ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గ్రామస్తులు జి ఆంజనేయులు, బయప్ప, మాజీ ఎంపీటీసీ వీరమానాయుడు, నారాయణస్వామి, నాగరాజు, అశోక్, అమరనాథ్, నరసింహులు తదితరులు తెలిపారు.

ఉల్లాసంగా టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ టీచర్స్ క్రికెట్ టోర్నీ ఉల్లాసంగా కొనసాగు తోంది. టోర్నీ నిర్వహణలో ఆరవ రోజైన సోమవారం జరిగిన పోటీలను తలుపుల ఎంఇఒ విజయ కుమార్ ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో నల్లచెరువు జట్టుపై గాండ్లపెంట విజయం సాధించింది. రెండవ మ్యాచ్ లో తనకల్ -2 జట్టుపై నల్ల మాడ విజయం సాధించింది. మూడవ మ్యాచ్ లో ఓడిసి జట్టుపై తలుపుల జట్టు విజయం సాధించింది. నాలుగో మ్యాచ్‌లో ముదిగుబ్బ జట్టుపై తనకల్-1 విజయం సాధించింది. విజేత జట్లను విద్యాశాఖ అధికారి విజయకుమార్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సి తాహెర్ వలి, సురేంద్ర, ఆజం భాష, హరి ప్రసాద్ రెడ్డి, రుద్రమ రెడ్డి, గౌసుల్‌ఆజం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీనివాసులు, అశ్వర్థ నారాయణ, గోపాల్, మనోహర, శివరామకృష్ణ, నాగేంద్ర, వెంకటనారాయణ, ప్రశాంత్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



విజేత జట్టుతో అధికారులు

సిబ్బందిని నియమించండి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రపంచ ప్రసిద్దిగాంచిన లేపాక్షి ఆలయ సందర్శనకు భక్తులు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి వస్తారని, భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామి రూరల్ సిఐ జనార్ధన్‌ను కోరారు. సోమవారం నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సిఐను రూరల్ స్టేషన్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు త్వరలో ఆలయాన్ని సందర్శించి, ఆలయ భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.


కొనసాగుతున్న ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల పరిశీలన

ప్రజాశక్తి-బత్తలపల్లి

ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల పున్ణపరిశీలన ప్రక్రియ బత్తలపల్లి మండలంలో కొనసాగుతోంది. ధర్మవరం ఆర్డీవో వెంకటశివరామిరెడ్డి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ నటరాజన్‌తో పాటు మరో నలుగురు తహశీల్దార్ల ఆధ్వర్యంలో పరిశీలన కార్యక్రమం మండల వ్యాప్తంగా కొనసాగుతున్నది.. ఆదివారం మండలంలోని బత్తలపల్లి, అప్పరాచెరువు, సంగాల, దంపెట్ల రెవెన్యూ గ్రామాలలోనూ, సోమవారం ఈదుల ముష్టూరు, మాల్యవంతం, ఓబుళాపురం, డి. చెర్లోపల్లి, గరిశలపల్లి, దంపెట్ల రెవెన్యూ గ్రామాలలో విఆర్ఓలతో కలసి ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ చేసిన భూములను పరిశీలించారు. భూములకు సంబంధించిన రైతులతోనూ, కొనుగోలుదారులతో వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకుల అభివృద్ధికి కృషి

జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



సదస్సులో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం అర్బన్

వాల్మీకుల భావితరాల భవిష్యత్తు, అభివృద్ధి కోసం తనవంతు సహాయ, సహకారాలు అందజేస్తానని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. సోమవారం స్థానిక రుద్రంపేటలోని వాల్మీకి భవనంలో ఎపి వాల్మీకి, బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి బోయ జాతి ఎస్‌టి సాధన నేపథ్యంలో 'మోసపోయిన వాల్మీకి జాతి.. వాల్మీకి ఎస్‌టి' అంశంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ (చర్చా సమావేశం) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో గొప్ప చారిత్రాత్మక, సమకాలీన అనుభావిక ఆధారాలు కలిగి ఉండి, ఎలాంటి కులవృత్తులు లేని వాల్మీకి జాతి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక, రాజకీయ, చట్టపరమైన చర్యలను రూపొందించడానికి రెండు రోజుల వర్క్ షాప్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. వాల్మీకి కుల పెద్దలు, మేధావులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని వాల్మీకి జాతి భవిష్యత్తుపై సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామి అన్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం రమానంద స్వామి ప్రెస్ క్లబ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రాంప్రసాద్, అధ్యక్షులు రామాంజనేయులు ఆయనకు స్వాగతం పలికారు. 20 సంవత్సరాల క్రితం ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం జరిగిందనిఅప్పటినుంచి ఎటువంటి మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో పెచ్చులూడి పోతున్నాయని ఈసందర్బంగా వారు రమానందస్వామి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ దాతల సహకారంతో ప్రెస్ క్లబ్ ఆధునికరణ పనులు చేపడుతోందని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని రమానంద స్వామిని కోరారు. దీనిపై స్పందించిన ఆయన ప్రెస్ క్లబ్ భవనానికి అవసరమైన పెయింటింగ్ మొత్తం తానే చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి అందించిన మహాగని చెట్లను ప్రెస్ క్లబ్ ఆవరణంలో నాటారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి ఫణి, ఆర్గనైజింగ్ అధ్యక్షులు షబ్బీర్, సీనియర్ పాత్రికేయులు ప్రకాష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




ప్రెస్ క్లబ్ లో దాతలను సన్మానిస్తున్న పాత్రికేయులు

భవిష్యత్తులో విద్యుత్ వాహనాలదే కీలకపాత్ర

ఎఫ్‌డిపి శిక్షణలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

విద్యుత్ వాహనాల సాంకేతికత భవిష్యత్తులో ఎంతో కీలకపాత్ర పోషించనున్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం నగర సమీపంలో ఉన్న పివికెకె ఐటి కళాశాలలో 'ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ' అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జెఎన్‌టియు నుంచి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం.విజయ్‌కుమార్, డాక్టర్ ఎస్.ప్రభు విద్యుత్ వాహనాల సాంకేతికతలో తాజా పరిజ్ఞానాన్ని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు పరిచయం చేయడానికి, పరిశ్రమలోని నూతన పరిణామాలను తెలుసుకోవడానికి ఇది ఒక మంచి వేదికగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జెఎన్‌టియు నుంచి ఎన్.శివనాగరాజు, కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూరారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దీప్తి జోర్దాన, ఎఒ మనోహర్‌రెడ్డి, ఎఫ్‌డీపీ కన్వీనర్ శ్రీనివాసన్, కో-కన్వీనర్ హరిప్రసాద్, అర్గనైజింగ్ సెక్రటరీ మహేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో ఉన్న చిన్నారులతో సత్యసాయి ట్రస్టీ రత్నాకర్, తదితరులు

ప్రశాంతి నిలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

శ్రీకృష్ణాష్టమి వేడుకలు ప్రశాంతి నిలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ సర్కిల్ లో విశాఖ జిల్లా పర్తి యాత్రలో పలువురు భక్తులు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వివిధ వేషధారణలతో అలరించారు. ఈ వేడుకలను సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ దంపతులు ప్రారంభించారు. వారికి కేరళ రాష్ట్ర కళాకారులు ప్రత్యేకమైన డబ్బులు, వాయిద్యాలతో స్వాగతం పలికారు. అక్కడ చిన్ని కృష్ణుని వేషధారణతో ఉన్న చిన్నారులతో రత్నాకర్ సరదాగా మాట్లాడి వారిని అభినందించారు. అలాగే సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న గోశాల నుంచి ఆవులను గోకులం నుంచి సత్యసాయి విద్యార్థులు ఊరేగించి సత్యసాయి మహా సమాధి చెంతకు తీసుకువెళ్లారు. ప్రత్యేక అలంకరణతో ఉన్న గోవులను పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రశాంతి నిలయంలో సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణ, గోపికల నృత్యాలతో అలరించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

రొద్దం : అక్రమంగా ఇసుక తరలిస్తుండగా సోమవారం మండలంలోని రొప్పాల గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు. ప్రతిరోజు రాత్రివేళ ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో తెల్లవారుజామున ఎస్ఐ పోలీసు సిబ్బందితో కలిసి రొప్పాల గ్రామం వద్ద నిఘా ఉంచారు. ఆ సమయంలో రెండు ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

నేరాలు ఘోరాలు

డివైడర్‌ను ఢీకొని వ్యక్తికి గాయాలు

మడకశిర : మండలంలోని చౌటుపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ శివప్ప సోమవారం ద్విచక్ర వాహనంపై పావగడ నుంచి మడకశిర వైపు వస్తూ పట్టణంలోని శివాలయం సమీపంలో రోడ్డు డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన శివప్పను స్థానికులు 108 ద్వారా మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా శివాలయం సమీపంలో రోడ్లు గుంతలమయం కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రహదారి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-శెట్టూరు

మండలంలోని అయ్యగార్లపల్లిలో సోమవారం ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అలుకూరు ఈరన్న కుమారుడు బాబు(21) భార్యకు 3 నెలల క్రితం అబార్షన్ అయింది. అప్పటి నుంచి అతడు తాగుడుకు(మద్యం) బానిస అయ్యాడు. ఈ క్రమంలో డబ్బుల కోసం తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. గత ఆదివారం ఉదయం బాబు మద్యం కోసం డబ్బులు అడగ్గా తల్లిదండ్రులు ఇవ్వకపోవడంతో ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. రాత్రైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో అతడి కోసం గాలించారు. సోమవారం ఉదయం చెరువు కట్ట వద్ద చెట్టుకు ఉరి వేసుకున్నట్లు గ్రామస్తులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. తండ్రి ఈరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కె.సుధాకర్ తెలిపారు.

దుకాణంలో చోరీ

గుత్తి : పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న సమ్రీన్ స్టీల్, సిమెంట్ ట్రేడర్స్ దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు దుకాణం పైకప్పుకు ఉన్న రేకులను తొలగించి లోపలికి చొరబడ్డారు. అక్కడ ఉన్న రూ.15వేల నగదు, విలువైన వస్తువులను అపహరించుకు వెళ్లారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

చోరీ కేసులో క్లూస్ టీం పరిశీలన

నార్పల : మండల కేంద్రంలోని బుద్ధి బావి చేను కాలనీలో ఆదివారం జరిగిన చోరీ చేసుకు సంబంధించి క్లూస్ టీం సిబ్బందిసోమవారం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ చోరీలో 6 తులాల బంగారు లాంగ్‌చైన్, వెండి పట్టీలు చోరీకి గురయ్యాయి. ఈనేపథ్యంలో సోమవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం చోరీ జరిగిన ఇంట్లో వేలిముద్రలు, తదితర వివరాలను సేకరిచారు. అనంతరం ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాగర్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మహిళా రైతుకు గాయాలు

గుత్తి : మండలంలోని రజాపురం గ్రామంలో విద్యుత్ స్తంభం నేలకు ఒరిగి మీద పడడంతో ఎద్దు మృతిచెందింది. మహిళా రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామ శివారులో ఉన్న తమ పొలంలో రైతు లింగేశ్వర్, భార్య లక్ష్మీదేవి వ్యవసాయ పనులు చేస్తుండగా గాలులకు పొలంలో ఉన్న విద్యుత్ స్తంభం నేలకొరిగి మీద పడింది. ప్రమాదంలో తీవ్రగాయాలతో ఎద్దు మృతిచెందింది. లక్ష్మీదేవికి తీవ్రగాయాలయ్యాయి. మరో ఎద్దు తీవ్రంగా గాయపడింది. విద్యుత్ స్తంభంకు చీలికలు ఉండడంతో దాన్ని మార్చాలని గతంలో ట్రాన్స్ కో అధికారులకు చెప్పామని బాధిత రైతు వాపోయాడు. అధికారులు పట్టించకపోవడంతో గాలులకు ఆ స్తంభం మీద పడి ఎద్దు మృతి చెందిందన్నారు. ఇటీవల రూ.1.60 లక్షలతో ఎద్దును కొనుగోలు చేశామని, అది ఇప్పుడు మరణించడంతో ఆర్థికంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ కో అధికారులు ఆదుకోవాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన బోయ పార్థసారధి(32) రెండు రోజుల క్రితం ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. దీంతో అతడిని హిందూపురం ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు వారి గ్రామం వెళ్లి పార్థసారధి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రభుత్వ భూమి కబ్జాదారులపై కేసు

ప్రజాశక్తి - కదిరి అర్బన్

మునిసిపాలిటి పరిధిలోని కదిరి రెవిన్యూ గ్రామం హిందూపూర్ ప్రధాన రహదారి సింహకోట పక్కనే ఉన్న 536 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ నారాయణరెడ్డి తెలిపారు. మూర్తి పల్లికి చెందిన మన్యం రెడ్డప్ప, జొన్న వీధిలో నివాసమున్న గూడూరు హరినాథ్ అలియాస్ పాల హరి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసినట్లు సిఐ చెప్పారు. ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా రూములు నిర్మించి, రూములకు అనుకోని రెండు రేకుల షెడ్డులు నిర్మించి బాడుగులకు ఇచ్చుకున్నట్లు సిఐ తెలిపారు. మునిసిపల్ అధికారులు వారికి నోటీసులు ఇచ్చినా ఖాళీ చేయకుండా ప్రభుత్వ నిభందనలను ఉల్లంగిస్తూ ఆక్రమణలు కొనసాగిస్తున్నారని స్థానిక మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించుకున్న షెడ్డును, రూములను మునిసిపల్ సిబ్బంది సహాయంతో తొలగిస్తుండగా కబ్జాదారులు ఫోన్ చేసి దుర్భాషలాడినట్లు కమిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సిఐ తెలిపారు. కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూర్తి పల్లికి కి చెందిన మన్యం రెడ్డప్ప, గూడూరు హరినాథ్ లపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు. నిందితులు గతంలో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లుగా నమోదు అయ్యాయని చెప్పారు. ఇలాంటి నేరాలకు దూరంగా ఉండాలని పోలీసులు వారిని పదే పదే హెచ్చరించినా, పలు మార్లు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. ఇలాంటి విషయాలలో మార్పు రాకపోతే అలాంటి రౌడీ షీటర్లపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ నారాయణరెడ్డి హెచ్చరించారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న సిఐ

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

మండల పరిధిలోని చిత్రావతి నది నుంచి గాని, ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి.శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం మండలంలోని చిత్రావతి నదిలో ఇసుకను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు జేసీబీ సాయంతో నది వద్ద ట్రెంచ్ త్రవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రావతి నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందడంతో చిత్రావతి నది వద్ద ట్రెంచ్ త్రవ్వించినట్లు తెలిపారు. ఈ మార్గాల ద్వారానే ఇసుకను ఆక్రమంగా తరలిస్తుండడంతో వాటి వద్ద గుంతలు తీయించామన్నారు. అయినప్పటికీ ఇసుకను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నం చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలను సీడ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుక అవసరమైన వారు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక రీచ్‌ల వద్ద, ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద నుంచి మాత్రమే ఇసుకను తీసుకు వెళ్లాలని సూచించారు. వాహనాల తనిఖీ సమయంలో ఇసుకను తరలిస్తు వాహనాల వారు తగిన రసీదు చూపించాల్సి ఉంటుందన్నారు. రసీదులో తేదీ, బిల్లు సమయం కూడా ఉంటుందని వాటిని కూడా తప్పక పాటించాలని చెప్పారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఇసుక తరలించకుండా దారి వద్ద ట్రెంచ్ తీయిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

44వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీ సత్యసాయి జిల్లా

పెనుకొండ | మంగళవారం 27-08-2024 | 8 పేజీలు





పెను'కొండ'ంత

అభివృద్ధి చేస్తాం


◆ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత,జౌళి శాఖమంత్రి సవిత

వార్త 7లో











రాజకీయ కోట 'పెను'కొండ

నాడు ఫ్యాక్షన్ కేంద్రంగా ముద్ర

నేడు ప్రజాచైతన్యంతో ఫ్యాక్షన్ దూరం

రెండు దశాబ్ధాలుగా ప్రశాంత వాతావరణం


ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండకు విజయనగర రాజుల రెండో రాజధానిగా పేరుంది. చారిత్రాత్మకంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న ఈ ప్రాంతం రాజకీయంగానూ చరిత్ర పుట్టల్లో నిలిచింది. గతం లో పెనుకొండ రాజకీయం అనగానే ఫ్యాక్షన్, హత్యలు,దాడులు గుర్తుకు వచ్చేవి. ఫ్యాక్షన్‌కు మారుపేరైనా ఈ ప్రాంతం రాష్ట్రస్థాయి లో గుర్తింపు తెచ్చుకుంది. పెనుకొండ నుంచి ప్రాతినిత్యం వహించిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హత్యకు గురైయ్యారంటే ఇక్కడి పరిస్థితులు ఏస్థాయిలో ఉండేవో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా గతం ఇప్పుడు ఆ ఫ్యాక్షన్ చరిత్ర దూరమైంది. ప్రస్తుతం పెనుకొండ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. రాజకీయ విభేధాలు మినహాయించి ఫ్యాక్షన్ భీజం అంతమైంది. ప్రస్తుతం రాయల కోటకు రాణిగా సవిత ఉన్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి కూటమి ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



పరిటాల రవి


పరిటాల సునీత


బికె పార్థసారధి



మంత్రి సవితమ్మ


ఎస్. రామచంద్రారెడ్డి

మాలగుండ్ల శంకరనారాయణ

1952లో పెనుకొండ నియోజకవర్గం ఏర్పడింది. ఇప్పటి వరకూ ఇక్కడ మూడుసార్లు ఉప ఎన్నికలతో కలసి 19 సార్లు సాధారణ ఎన్నికలు జరిగాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్, కాంగ్రెస్(ఐ) 6సార్లు, తెలుగుదేశం 10 సార్లు విజయం సాధించాయి. ఇద్దరూ స్వతంత్ర అభ్యర్థులూ ఇక్కడి నుంచి గెలుపొందారు. 2019 ఎన్నికలో వైయ ఎస్సార్ సీపీ విజయం సాధించింది. నియోజకవర్గం నుంచి ఎస్. రామచంద్రారెడ్డి, పరిటాల రవీంద్ర, మాలగుండ్ల శంకర నారాయణలు మంత్రుగా పని చేశారు. ప్రస్తుతం సవిత బీసీ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రిగా పని చేస్తున్నారు. నియోజకవర్గం నుంచి తొలి మహిళా మంత్రిగా సవిత చరిత్ర కెక్కారు.

చరిత్ర సృష్టించిన ఎస్.రామచంద్రారెడ్డి..

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎస్.రామచంద్రారెడ్డి పార్టీకి బలోపేతానికి కృషి చేశారు. అనంతరం పెనుకొండ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో 14 శాఖలకు మంత్రిగా పని చేసి చరిత్ర సృష్టించారు. హిందూపురం పార్లమెంట్ సభ్యునిగానూ ఈయన పని చేశారు. ఎన్టీఆర్‌కు అత్యంత విశ్వాస పాత్రునిగా ఉన్నారు. అనంతం మారిన రాజకీయ పరిణామాల కారణంగా ఈయన కాంగ్రెస్ పార్టీలో చేశారు.

పెనుకొండ 'పరిటాల' ముద్ర

పెనుకొండ నియోజకవర్గంతో పరిటాల కుటుంబానికి విడదీయరాని సంబంధం ఉంది. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఈ నియోజకవర్గంలోతనదైన ముద్ర వేసి అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, ఓసారి మంత్రిగా పనిచేశారు. పెనుకొండ ఎమ్మెల్యేగా కొనసాగుతుండగానే 2005లో ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైయ్యారు. అప్పట్లో ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. రవి మృతితో ఆయన భార్య పరిటాల సునీత రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2005లో జరిగిన ఉప ఎన్నికల్లో ఈమె పెనుకొండ నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజకవర్గం పునర్విభజన కారణంగా పరిటాల సునీత సొంత మండలం రామగిరి రాప్తాడు నియోజకవర్గంలోకి వెళ్లడంతో 2009,2014 ఎన్నికల్లో అక్కడి నుంచి పోటీ చేశారు. 2019 ఎన్నికల్లో పరిటాల సునీత పోటీ నుంచి తప్పుకుని కుమారుడు పరిటాలశ్రీరాంను పోటీనిలబడ్డారు. వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. అనంతరం 2024 ఎన్నికల్లో సునీత పోటీ చేసి విజయం సాధించారు.

రాయల కోటకు రాజు బి.కె.పార్థసారథి...

పరిటాల రవీంద్ర కుటుంబం తర్వాత పెనుకొండ నియోజకవర్గంలో బి.కె.పార్థసారథి రెండు పర్యాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009,2014 ఎన్నికల్లో ఈయన వరుసుగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభావంతో వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ చేతి ఓటమి పాలైయ్యారు. అంతకు ముందు హిందూపురం ఎంపీగా ఒకసారి విజయం సాధించారు. 2004లో ఎంపిగా పోటీచేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కదిరికి చెందిన కర్నాల్ నిజాముద్ధీన్ చేతిలో ఓడిపోయారు. బీసీ కురుబ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఈయనకు గుర్తింపు ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. అనంతరం శ్రీసత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షునిగా పని చేసి, 2024 ఎన్నికల్లో హిందూపురం ఎంపీ అభ్యర్థిగా గెలుపొందారు.


కోటకు రాణి సవిత..

పెనుకొండ తెలుగుదేశం పార్టీకి కంచుకోట.1994లో పరిటాల రవీంద్ర విజయంతో పెనుకొండ కోటపై తెదేపా జెండా ఎగిరింది. అప్పటి నుంచి 2014 వరకూ టిడిపిఅభ్యర్థులుగా విజయం సాధిస్తూ వచ్చారు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి హవాతో వైకాపా పెనుకొండ కోటపై జెండా ఎగువేసింది. మాలగుండ్ల శంకరనారాయణ విజయం సాధించారు. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత సవితను అన్ని విధాలుగా దెబ్బతీసేందకు పన్నాగాలు పన్నారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించిన పార్టీ క్యాడర్‌ను కాపాడుతోడానికి ఎదరునిలిచి పోరాటం చేశారు. సవితను ఆర్థికం గా దెబ్బతీసేందుకు క్వారీలను, పెట్రోల్ బంకులపై విజిలెన్స్ దాడులు చేయించారు. అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపాలను కుతంత్రాలు చేసినప్పటికీ వెనుకడుగు వేయలేదు. నియోజకవర్గంలో తనదైన శైలిలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్టు కోసం ఓ పక్క బి.కె.పార్థసారథి తీవ్ర ప్రయత్నాలు చేసి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు సవిత వైపు మొగ్గు చూపారు. ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఉషశ్రీ చరణ్‌పై అత్యధిక మెజార్టీతో విజయం సాధించి తిరిగి పెనుకొండ కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తొలిసారే కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కించుకున్నారు.

1953 నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు...

1953	ఎల్ఎన్‌రెడ్డి (స్వతంత్ర అభ్యర్థి)	ప్రత్యర్థి... సి.రెడ్డి(కాంగ్రెస్)
1955	చిదంబరరెడ్డి(కాంగ్రెస్)	ప్రత్యర్థి... ఆదినారాయణరెడ్డి(సిపిఐ)
1962	నరసిరెడ్డి (స్వతంత్ర)	చిదంబరరెడ్డి(కాంగ్రెస్)
1967	నారాయణరెడ్డి(కాంగ్రెస్)	సంజీవరెడ్డి(స్వతంత్ర)
1972	ఎస్.డి నారాయణరెడ్డి(కాంగ్రెస్)	గంగుల నారాయణరెడ్డి(స్వతంత్ర)
1978	ఎస్.నారాయణరెడ్డి(కాంగ్రెస్ఐ)	గంగుల నారాయణరెడ్డి(జనతా)
1983	ఎస్.రామచంద్రారెడ్డి(టిడిపి)	గుంగుల నారాయణరెడ్డి(స్వతంత్ర)
1985	ఎస్.రామచంద్రారెడ్డి(టిడిపి)	జి.వీరన్న (కాంగ్రెస్)
1989	ఎస్.చెన్నారెడ్డి(కాంగ్రెస్)	ఎస్. రామచంద్రారెడ్డి(స్వతంత్ర)
1991	ఎస్.వి. రమణారెడ్డి(కాంగ్రెస్)	ఉప ఎన్నిక జి.లింగప్ప(టిడిపి)
1994	పరిటాల రవీంద్ర(టిడిపి)	ఎస్.వి.రమణారెడ్డి(కాంగ్రెస్)
1995	పరిటాల రవీంద్ర (టిడిపి)	ఎస్.వి.రమణారెడ్డి(కాంగ్రెస్) ఉప ఎన్నికలు
1999	పరిటాల రవీంద్ర(టిడిపి)	బెల్లం సుబ్రమణ్యం(కాంగ్రెస్)
2004	పరిటాల రవీంద్ర (టిడిపి)	భానుమతి(కాంగ్రెస్)
2005	పరిటాలసునీత(టిడిపి)	బి.శ్రీరాములు(కాంగ్రెస్) ఉప ఎన్నిక
2009	బి.కె.పార్థసారథి(టిడిపి)	కె.టి.శ్రీధర్(కాంగ్రెస్)
2014	బి.కె.పార్థసారథి(టిడిపి)	మాలగండ్ల శంకరనారాయణ(వైసీపీ)
2019	శంకర నారాయణ(వైసీపీ)	బి.కె.పార్థసారథి(టిడిపి)
2024	ఎస్.సవిత (టిడిపి)	ఉషశ్రీచరణ్(వైసీపీ)

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్



2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది (పాతచిత్రం)


ప్రజాశక్తి ప్రింటింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అప్పటి మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు (పాతచిత్రం)

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ గేయానంద్, కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్,పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠకులకు చేరవేసింది.

రాయల కీర్తి పతాక పెనుకొండ

నాటి వైభవం తెలిపే చారిత్రక ఆనవాళ్లు
ఇంజినీరింగ్ నైపుణ్యం అద్భుతం
దర్శించి తీరాల్సిన కట్టడాలు

ప్రజాశక్తి-పెనుకొండ

విజయనగర రాజుల వైభవ ప్రతీక పెనుకొండ. రాజులు, రాజ్యాలు పోయినా ఆనాటి వారి వైభవం, చారిత్రక కట్టాడాలు, ఎన్నో అద్భుతమైన ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ విధానం చూస్తే నేటికీ ఆశ్చర్యం కలుగుతుంది. ఈ కట్టడాలు, నైపుణ్యం ఎలా సాధ్యమైందన్న ప్రశ్నలూ తలెత్తుతాయి. పెనుకొండలో ఎన్నో అద్భుత, సుందర ప్రదేశాలు చారిత్రక ఆనవాళ్లుగా మిగిలిపోయాయి. విజయనగర రాజుల రెండో రాజధానిగా ప్రసిద్ధి చెందిన పెనుకొండలో పురాతన దేవాలయాలు, గిరిదురాయి, రాజ భవనాలు, నేటికీ చెక్కు చెదరని కోట గోడలు పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. ఆనాటి ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. కట్టడాల్లో కనిపించే వైవిధ్యం, శిల్పాకళా నైపుణ్యం అబ్బుర పరుస్తున్నాయి. పెనుకొండ చక్రవర్తి క్రియాశీల వడియార్ కట్టించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. 1320లో కోయనేల రాజైన వీర బల్లూకుడి ఆధీనంలోకి వచ్చింది. ఆయన అల్లుడైన యాశమనాయుడు పెనుకొండ దుర్గాధీశుడిగా నియమితులయ్యారు. యాశమనాయుడుని 1340లో బుక్కరాయులు బంధించి తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. 1850లో బుక్కరాయల కుమారుడైన విరూపణ్ణకు కోట రక్షణ బాధ్యతలు అప్పగించారు. అనంతరం చిక్కవడియార్ అనే మంత్రి కోటకు రక్షకుడయ్యారు. ఇతని కాలంలోనే కోట శత్రు దుర్భేద్యంగా నిర్మించారు. ఏడు ప్రాకారాలు, నాలుగు ముఖ ద్వారాలు, 12 బురుజులతో దుర్భేద్యంగా కోటను నిర్మించారు. అనంతరం పెనుకొండ చక్రీశ్వర అనే బిరుదుతో సింహాసనాన్ని అధిరోహించి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. కృష్ణదేవరాయలు దండ నాయకులను ఓడించి ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. తల్లికోట యుద్ధం అనంతరం రాయలు అల్లుడైన ఆళీయరామరాజు హంపీ నుంచి పెనుకొండకు రాజధానిని మార్చాడు. 1577లో బీజాపూర్ సుల్తాన్ పెనుకొండ కోటను ముట్టడించడానికి ప్రయత్నించగా సవరం చిన్నప్ప ధైర్యంగా ఎదురించి తిప్పికొట్టాడు. చిరవకు 1652లో బీజాపూర్ సుల్తాన్ స్థానిక పాలకుల తో కలిసి కుట్ర పన్ని పెనుకొండను ఆక్రమించుకు న్నాడు. 1783లో మైసూర్ సుల్తాన్ హైదర్‌అలీ ఆధీనం లోకి వచ్చింది. తరువాత ఆయన కుమారుడైన టిప్పు సుల్తాన్ ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. అనంతరం ఆంగ్లేయులు స్వాధీనం చేసుకుని దత్త మండలాల్లో చేర్చారు. నాటి వైభవానికి గుర్తుగా నేటికీ నిలిచిన అపూర్వ కట్టడాలు చెక్కు చెదరక విరాజిల్లుతున్నాయి. ఘన చరిత్రకు నిదర్శనంగా నిలుస్తున్న నిర్మాణాలు, దేవాలయాల్లో అబ్బుర పరుస్తున్న శిల్ప సంపద విజయనగర రాజుల రెండో రాజధానిగా విరాజిల్లిన పెనుకొండ నేడు జైనులు, ముస్లింలు, హిందువులతో తమ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.


కోనేరు


శ్రీకృష్ణదేవ రాయలు విగ్రహం


తిమ్మరుసు బందీఖానా



గగనమహల్


పెనుకొండ ఖిల్లా

పెనుకొండలో చరిత్రకు నిదర్శనాలు..

పెనుకొండలో చరిత్రకు నిదర్శనాలుగా పలు కట్టడాలు, భవనాలు, దేవాలయాలు ఉన్నాయి. రాయలు వేసవి విడిది గగన్‌మహల్, కొండపైన ఖిల్లా, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, తిమ్మరుసు బందీఖానా, తిమ్మరుసు సమాధి, కొండపైన కోనేరు, హరిహర దేవాలయాలు, హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నామైన బాబయ్యదర్గా, షేర్‌ఖాన్ మసీదు, బెహలూల్‌షా దర్గా, బోగసముద్రం చెరువు, కుంభకర్ణ ప్రాజెక్టు, ప్రసిద్ధి చెందిన పశ్చాపార్వనాథస్వామి జైన దేవాలయం, 50 అడుగుల వేద వ్యాసతీర్థుల బృందావనం, కియా కార్ల పరిశ్రమ, గొల్లపల్లి రిజర్వాయర్, గొందిపల్లి కైలాశ క్షేత్రం వంటి ప్రదేశాలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి.


కొండపై ధ్యానముద్రలో ఏర్పాటు చేసిన శివుని విగ్రహం


కొండపైకి ఏర్పాటు చేసిన దారి

కళా విహీనంగా చారిత్రక ఆనవాళ్లు

ప్రభుత్వాలు మారినా అభివృద్ధికి నోచని కట్టడాలు
గతంలో ఘనంగా రాయలు ఉత్సవాలు
ఆ తర్వాత అటకెక్కిన ఉత్సవాల నిర్వహణ

ప్రజాశక్తి-పెనుకొండ


పెనుకొండలో ఉన్న చారిత్రక కట్టడాలు నేడు కళా విహీనంగా మారిపోయాయి. గుప్తనిధుల వేటగాళ్లకు పెనుకొండ కొండ అడ్డాగా మారిందని చెప్పవచ్చు. రాత్రివేళ కొండపై గుర్తు తెలియని వ్యక్తులు ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేసి చారిత్రక కట్టడాలను ధ్వంసం చేశారు. గుప్తనిధుల వేటగాళ్లను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసినప్పటికీ వారి ఆగడాలు మాత్రం ఆగలేదు. పోలీసులు నిత్యం పర్యవేక్షిస్తున్నా వారి కళ్లు గప్పి తవ్వకాలకు పాల్పడుతున్నారు. దీంతో కొండపై ఉన్న చారిత్రక కట్టడాలు కనుమరుగువుతున్నాయి. కొండపై ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి ఆ సంస్థ పనులు ప్రారంభించినప్పటికీ ఇంతవరకూ పనులు వేగవంతం చేయలేదు. పెనుకొండ పట్టణంలో ఉన్న కోట గోడ అక్కడక్కడ కూలుతోంది. కోటను అభివృద్ధి చేయడానికి సంబంధింత శాఖ చొరవ చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పెనుకొండలో చారిత్రక కట్టడాలకు పూర్వవైభవం తీసుకొచ్చేలా మంత్రి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏటా నిర్వహించాల్సిన రాయలు ఉత్సవాలను గత ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాయలు ఉత్సవాల నిర్వహించడంతో పాటు పెనుకొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి.


శిథిలమైన లక్ష్మీనరసింహస్వామి ఆలయం


శిథిలమైన కోనేరులోని మండపం

హామీల వర్షం... ఆచరణ శూన్యం

2010లో రాయలు పంచశతాబ్ది ఉత్సవాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించింది. ఆ సమయంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు పెనుకొండకు వరాల జల్లు కురిపించారు. కొండపై శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునరుద్ధరణ, కొండపై గవర్నర్ బంగ్లా నిర్మాణానికి సంబంధించి హామీలు ఇచ్చారు. అలాగే పెనుకొండను పర్యాటక కేంద్రంగా గుర్తించి టూరిజం హబ్‌గా చేస్తామని ప్రకటించినా అమలుకు నోచుకోలేదు. అనంతరం 2014లో టిడిపి అధికారం చేపట్టిన అనంతరం రాయలు ఉత్సవాలు నిర్వహించారు. ఆ సమయంలో అప్పటి మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే బికె.పార్థసారధి పెనుకొండ కొండపై పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఇందుకు గానూ కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తామంటూ ప్రకటించగా ఇక పెనుకొండ రూపురేఖలు మారిపోతాయని ఇక్కడి ప్రజలు మురిసిపోయారు. చారిత్రక కట్టడాలకు పూర్వవైభవం సంతరించుకుంటుందని సంబరపడ్డారు. ప్రజాప్రతినిధులు ప్రకటించిన విధంగా అభివృద్ధి పనులు ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రారంభం కాలేదు కదా ఒక్క పైసా కూడా నిధులు కూడా మంజూరు కాలేదు. హామీలు గుప్పించిన మంత్రులు పెనుకొండ వైపు కన్నెత్తి చూడలేదు. కొండపైన ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి అనుమతులిచ్చినప్పటికీ ఇంతవరకూ పనులు ప్రారంభించలేదు. ఎమ్మెల్యే మాత్రం కొండపైకి రోడ్డు నిర్మాణానికి రూ. 14కోట్లు, తాగునీటి కోసం రూ. 1.2కోట్లు మంజూరుచేశారు. అనంతరం 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పాడినప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొందిన శంకరనారాయణ రోడ్లు భవనాల శాఖ మంత్రి పదవి దక్కించుకున్నారు. దీంతో అసంపూర్తిగా ఉన్న కొండపైకి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. తర్వాత ఇస్కాన్ సంస్థ టెంపుల్ నిర్మాణానికి పనులు ప్రారంభిస్తామని ప్రకటనలు చేసినా ఇంతవరకూ ఆచరణకు నోచుకోలేదు.


గుప్త నిధుల తవ్వకాల్లో ధ్వంసమైన తిమ్మరుసు సమాధి

మంత్రి సవిత దృష్టి సారించాలి

పెనుకొండను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సవిత దృష్టి సారించాలి. ఏటా నిర్వహించాల్సిన రాయలు ఉత్సవాలను తిరిగి నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూలు చేయించాలి. పెనుకొండ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇప్పటికే కియా కార్ల పరిశ్రమ రాకతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. నిరుద్యోగ సమస్య కాస్త తగ్గింది. ముఖమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ ప్రాంతం అంటే అత్యంత ఇష్టం ఉంది. పెనుకొండను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్న ఆశాభావం ప్రజలల్లో ఉంది.

ఎంపి కేంద్ర నిధులు తీసుకురావాలి

హిందూపురం ఎంపి బికె.పార్థసారధి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి పర్యాటకంగా అభివృద్ధికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఇప్పుడు చక్కటి ఆవకాశం ఉంది. కేంద్ర పర్యాటక శాఖ మంత్రితో చర్చించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

44వ ప్రజాశక్తి వార్షికోత్సవ సందర్భంగా అధికారులకు, నాయకులకు శుభాకాంక్షలు... నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల సమస్యలు, అధికారులకు, తెలుపుతూ దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...

నిమ్మల శ్రీధర్
సీనియర్ టిడిపి నాయకులు, గోరంట్ల

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

43 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 44వ సంవత్సరంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి, పాఠకులకు అభిమానులకు శుభాకాంక్షలు

VRAలు రొద్దం.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అనునిత్యం ప్రజాసమస్యలను వెలికి తీసి నాటి పరిష్కారానికి కృషి చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా మా హృదయపూర్వ శుభాకాంక్షలు తెలుపుతూ...

44వ వార్షికోత్సవం

ఎమ్.బషీర్ (VRO) గుట్టూరు, పెనుకొండ
బాల పెద్దన్న (VRO) మునిమడుగు, పెనుకొండ
రామాంజినేయులు (VRO) గోనిపేట, పెనుకొండ
గంగాధర్ (VRO) వెంకటరెడ్డిపల్లి, పెనుకొండ

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి, పాఠకులకు, శుభాకాంక్షలు తెలుపుతూ..

44వ వార్షికోత్సవం

ఆనంద్ కుమార్
రోడ్లు, భవనాల శాఖ, పెనుకొండ

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వారి పరిష్కారానికి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న "ప్రజాశక్తి" దిన పత్రిక 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలుతెలుపుతూ..

యస్.జబీవుల్లా
కాంట్రాక్టర్, పెనుకొండ

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

43 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తిచేసుకొని 44 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు, యాజమాన్యానికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

మల్లికార్జున వి.ఆర్.ఓ.,
చోలేమర్రి, రొద్దం మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

మండల ప్రజలకు అధికారులకు నాయకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నాగరాజు వి.ఆర్.ఓ.
పెద్దమంతూరు, రొద్దం మండలం.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

44వ ప్రజాశక్తి దిన పత్రికకు, వార్షికోత్సవ శుభాకాంక్షలు.. అలాగే టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...

నరసింహులు
టిడిపి సీనియర్ నాయకులు, పులేరు పంచాయతీ మరెడ్డిపల్లి (గ్రా), గోరంట్ల.

శ్రీనివాసులు
స్టోర్ డీలర్, ఎర్రపల్లి (గ్రా), గోరంట్ల మండలం.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

44వ ప్రజాశక్తి దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.. అలాగే మండలంలోని టిడిపి నాయకులకు, అధికారులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు. నిజాలు నిర్భయంగా వ్రాస్తూ.. ప్రజా సమస్యలపై అధికారులకు తెలియజేస్తూ.. దినదినాభివృద్ధి చెందుతున్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

44వ వార్షికోత్సవం

కృష్ణమూర్తి
టిడిపి నాయకులు, బాచన్న పల్లి, గోరంట్ల మం॥

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

44వ ప్రజాశక్తి దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.. అలాగే మండలంలోని టిడిపి నాయకులకు, అధికారులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు. నిజాలు నిర్భయంగా వ్రాస్తూ.. ప్రజా సమస్యలపై అధికారులకు తెలియజేస్తూ.. దినదినాభివృద్ధి చెందుతున్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

44వ వార్షికోత్సవం

రాజారెడ్డి
మండల టిడిపి మాజీ కన్వీనర్, కసిరెడ్డిపల్లి, గోరంట్ల మం॥

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తింపు పొందినది
శ్రీధర్ రెడ్డి బిల్డింగ్ మదీన మసీద్ వెనుక, గోరంట్ల
నర్సరీ నుండి 10వ తరగతి వరకు

44వ ప్రజాశక్తి దినపత్రిక కు వార్షికోత్సవ శుభాకాంక్షలు... మండలంలోని అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు...

- విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిచడమే మా ధ్యేయం.
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన.
- క్రమ శిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యాబోధన.

ఇట్లు
శాంతినికేతన్ పాఠశాల యాజమాన్యం
గోరంట్ల

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్

43 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 44వ సంవత్సరంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి, పాఠకులకు అభిమానులకు శుభాకాంక్షలు.

కేశవ రెడ్డి EORD, MPDO ఆఫీస్
రొద్దం మండలం

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దిన పత్రికకు, సిబ్బందికి శుభాకాంక్షలు... అలాగే జిల్లా అధికారులకు, గ్యాస్ వినియోగదారులకు శుభాకాంక్షలు...

- ప్రతి కస్టమర్ రెండు సంవత్సరాలకు ఒకసారి మీ యొక్క గ్యాస్ పైపు మార్చుకోవాలి.
- ఏదైన గ్యాస్ లీకేజీ అని తెలిసినప్పుడు సొంత ప్రయోగం చేయకుండా ఏజెన్సీవారికి తెలపాలి.
- ప్రతిరోజు పడుకునే సమయంలో రెగ్యులేటర్ ఆఫ్ చేసి పడుకోవాలి.

పి.రాజీవ్‌దేవ్
జిల్లా ఎల్.పి.జి గ్యాస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సత్యసాయి జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

43 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 44వ సంవత్సరంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి, పాఠకులకు అభిమానులకు శుభాకాంక్షలు

ఓ.టి.చంద్రశేఖర్
సర్వేయర్
రొద్దం మండలం.

ప్రజాశక్తి 44 వ వార్షికోత్సవ

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

మండల ప్రజలకు అధికారులకు నాయకులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గోపాల్
దొడగట్ట సచివాలయం వి.ఆర్.ఓ.
రొద్దం మండలం

ప్రజాశక్తి 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

మండల ప్రజలకు, అధికారులకు నాయకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

షేక్ బాబా వి.ఆర్.ఓ.
ఎం. కొత్తపల్లి, రొద్దం మండలం.

ప్రజాశక్తి 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

43 వసంతాలు పూర్తి చేసుకొని 44 వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి దినపత్రికకు, యాజమాన్యానికి, మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ..

రమేష్, VRO
రెడ్డిపల్లి. రొద్దం మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

ప్రతి అక్షరం ప్రజలపక్షం అనే నినాదంతో ప్రజా సమస్యల పరిష్కారానికి అక్షరమే ఆయుధంగా పోరాటం చేస్తూ. 43 వసంతాలు పూర్తి చేసుకొని 44వ వసంతంలోకి జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రికకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

రామమోహన్ (రొద్దం-2 ఇంఛార్జ్)
వి.ఆర్.ఓ. కంబాలపల్లి
రొద్దం మండలం.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

44వ ప్రజాశక్తి దిన పత్రికకు, వార్షికోత్సవ శుభాకాంక్షలు... అలాగే టిడిపి నాయకులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...

అనుమోలు హరి
టిడిపి నాయకులు, గుమ్మయ్య గారి పల్లి, గోరంట్ల (మం).

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

సక్సస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థ. నర్సరీ నుండి 7వ తరగతి వరకు
గంగుల రామక్రిష్ణా రెడ్డి కాంపౌండ్, గంగంపల్లి రోడ్, గోరంట్ల

44వ ప్రజాశక్తి దినపత్రిక కు వార్షికోత్సవ శుభాకాంక్షలు... అలాగే అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు...

- విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిచడమే మా ధ్యేయం.
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన.
- క్రమ శిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యాబోధన.

డి.ఆర్ అంజన్ రెడ్డి, MA.B.Ed
కరస్పాండెంట్,
సెల్ : 7702265752

INDIAN DESIGNS Exports Pvt. Ltd

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గార్మెంట్ రంగంలో కొత్త అధ్యయనాన్ని సృష్టించి కరువు మండలంలో కల్పవృక్షంలా నిరుద్యోగ యువతీ-యువకులకు, మహిళలకు ఉపాధి కల్పిస్తూ వేల కుటుంబాలకు, వెలుగులు నింపుతూ.. ఇండియన్ డిజైన్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అభివృద్ధికి చేదోడు-వాదోడుగా ఉన్న ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఇండియన్ డిజైన్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ
హిందూపుం, పరిగి మండలం.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం వార్త కథనాలు ప్రచురిస్తూ..ప్రజల మన్ననలు పొందుతూ..44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న "ప్రజాశక్తి" దిన పత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు

గోపాల్
మాజీ సర్పంచ్,
వెంకటరెడ్డిపల్లి, పెనుకొండ

శోభన్ సప్తగిరి
2వ కౌన్సిలర్,
వెంకటరెడ్డిపల్లి, పెనుకొండ

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షాన వ్రాస్తూ కార్మిక, కర్షక బడుగు, బలహీన వర్గాల కోసం వెలసి 44వ వసంతంలోకి అడుగిడుతున్న "ప్రజాశక్తి" దినపత్రికకు, యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, శుభాకాంక్షలు తెలియజేస్తూ..
మీ...

బి.చంద్ర
ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు, సోమందేపల్లి

పి.గణేష్ కుమార్
ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సోమందేపల్లి

మల్లికార్జున
సోమందేపల్లి టౌన్ రెండవ సచివాలయ కార్యదర్శి.

ప్రజాశక్తి 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ 43 వసంతాలు పూర్తి చేసుకొని 44వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంగా సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

వన్నూరప్ప
వి.ఆర్.ఓ., తురకలపట్నం,
రొద్దం మండలం

ప్రజాశక్తి 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సూర్యనారాయణ వి.ఆర్.ఓ.
లోచెర్ల, రొద్దం మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

మండల ప్రజలకు అధికారులకు నాయకులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు 43 వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఫయాజ్
వి.ఆర్.ఓ. కలిపి, రొద్దం మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్

43 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 44వ సంవత్సరంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి పాత్రికేయులకు పాఠకులకు అభిమానులకు శుభాకాంక్షలు

అంజినరెడ్డి
కరస్పాండెంట్
టీచ్ హైస్కూల్, రొద్దం మండలం.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ చేతన్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
ఎన్. నాగేంద్ర, తహశీల్దార్

అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ 43 వసంతాలు పూర్తి చేసుకొని 44వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

అనిల్ కుమార్
వి.ఆర్.ఓ., చిన్నమంతూరు, రొద్దం మండలం.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

అక్షరమే ఆయుధంగా-ప్రజా సమస్యలపై పోరాడుతూ.. ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.. అలాగే మండలంలోని అధికారులకు, నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రజాశక్తి **అభిమాని**
గోరంట్ల

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కర్షక, కార్మిక కర్గ ప్రజల పక్ష పత్రిక "ప్రజాశక్తి" 44వ వసంతవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు.

వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్,
కో॥ఆప్షన్ సభ్యులు, కోనాపురం, పెనుకొండ

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా వైయస్ఆర్‌సిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ..

44వ వార్షికోత్సవం

సూర్యప్రకాశ్ రెడ్డి
మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు, పెనుకొండ

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు

44వ వార్షికోత్సవం

ప్రజల పక్షాన పోరాటం చేస్తూ.. సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా ఉన్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవం జరుపుకుంటు సందర్భంగా వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులకుశుభాకాంక్షలు తెలుపుతూ..

నాగమూర్తి, సర్పంచ్
కురుబవాండ్లపల్లి (ఎర్రమంచి), పెనుకొండ

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో అనునిత్యం సామాన్యుల గొంతుకగా నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. మున్ముందు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ.. మీ.

CITU ప్రీకాట్ బి వర్కర్స్ యూనియన్ కమిటీ
కొడిగెనహళ్ళి, పరిగి మండలం.

ఆప్తులకు ఆపన్న హస్తం .. దివ్య ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్ట్



పరిగి వేణుగోపాలరావును సన్మానిస్తున్న సిఐటియు మహిళలు (ఫైల్ ఫొటో)

పేదలకు అండగా నిలుస్తున్న వేణుగోపాల్ రావు

పరిగి మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు

ఆయన సేవలు ఆదర్శనీయమంటున్న నాయకులు, అధికారులు

ప్రజాశక్తి- పరిగి

ప్రతి పైసా వెనుకేసుకుని కోట్ల రూపాయలు సంపాదిస్తూ ఆస్తులు పెంచుకుంటున్న నేటి కాలంలో నిరుపేదలకు తన వంతు సాయం చేస్తూ ఆప్తుడుగా పేరుతెచ్చుకున్నారు దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు. పుట్టి పెరిగిన పరిగి మండలాన్ని తన వంతుగా ఎంతోకొంత అభివృద్ధి బాటలోకి తీసుకు వస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు. 1997 సంవత్సరంలో పరిగి నుండి వేణుగోపాలరావు ఉన్నత విద్యాభ్యాసంతో పాటు తనకంటూ ఒక గుర్తింపును పొందారు. ఎంబీఏ పూర్తి చేయడంతో పాటు పలు ప్రైవేట్ కంపెనీల్లో పనిచేశారు. పరిగి మండలం అభివృద్ధి కోసం ఏదో విధంగా తమ వంతు సాయం అందించాలన్న తపనతో 2014 సంవత్సరంలో తిరిగి పరిగికి వచ్చారు. అనంతరం వ్యాపార రంగంలో తమకున్న భూములను వినియోగించి అభివృద్ధివైపు అడుగులు వేశారు.అంతలోనే 2017లో ఆయన కుమార్తె దివ్య అనారోగ్యంతో మృతిచెందింది. ఈఘటన ఆయనను, ఆయన కుటుంబాన్ని కలచివేసింది. నాటినుండి కుమార్తె పేరు మీదుగా దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలుస్తున్నారు.

గర్భిణులకు ఉచిత భోజన వసతి, షెడ్డు ఏర్పాటు

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరిగి మండల వ్యాప్తంగా ఎంతోమంది హై రిస్క్ గర్భిణులు ఆరోగ్య పరీక్షల కోసం మండల కేంద్రానికి వచ్చేవారు. అక్కడ వారి ఇబ్బందులను తెలుసుకున్న దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు 2018 నుండి నెలలో ప్రతి శుక్రవారం నాలుగు సార్లు వైద్య పరీక్షలకు వచ్చే ప్రతి గర్భిణికి ఉచితంగా భోజన వసతి కల్పిస్తూ వారు అక్కడే భోజనం చేసేందుకు లక్ష రూపాయలతో షెడ్డు నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. దీంతోపాటు లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భిణులకు ఉచిత భోజన వసతి 6 నెలలు పాటు కల్పించడంతో దీనిని ఆదర్శంగా తీసుకున్న లేపాక్షి ఆలయ ట్రస్ట్ చైర్మన్ ఆసుపత్రిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

శానిటరీ నాప్కిన్ యంత్రం ఏర్పాటు

హిందూపురం ప్రాంతంలో వేణుగోపాల్‌రావుకు విద్యార్థి దశ నుండి ఆయనకంటూ గుర్తింపు ఉండటంతో కళాశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయుల ఆదేశాల మేరకు పలు కళాశాలల్లో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఎయిడెడ్ ఎస్డిజిఎస్, ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థినులు రుతుక్రమణ దశలో పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కళాశాల యాజమాన్యం సూచనల మేరకు శానిటరీ నాప్కిన్ యంత్రం ఏర్పాటు చేశారు. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో ప్రభుత్వం సైతం ప్రతి పాఠశాలకు సానిటరీ నాప్కిన్ యంత్రాల ఏర్పాటుచేయడం ఆయన పనితీరుకు నిదర్శనంగా మారాయి.

గ్రామీణ క్రీడాకారులకు అండగా.....

పరిగి మండలం నుండి జిల్లా, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలన్న ఉద్దేశంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల ఉన్నత స్థాయి క్రీడలకు దూరంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందించారు.

స్ఫూర్తి నింపిన కరోనా సేవలు

దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కరోనా సమయంలో పరిగి వేణుగోపాలరావు మండల వ్యాప్తంగా చేసిన సేవలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయి. ఆయన సేవలను గుర్తించిన అధికారులు బెస్ట్ ఎన్జీవో గా అవార్డును ప్రకటించారు. కరోనా సమయంలో సేవలందించి ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలబడిన విలేకరులను గుర్తించి సన్మానించారు.

తుఫాను బాధితులకు చేదోడు వాదోడుగా.....

రాష్ట్రవ్యాప్తంగా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన బాధితులను గుర్తించి వారికి అండగా నిలిచిన వారిలో దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ కీలకమైన పాత్ర పోషించింది..

నిరాశ్రయులకు ఆప్తుడిగా...

ఆరోగ్యమే మహాభాగ్యం అని నమ్మి మండల వ్యాప్తంగా ఏ ఒక్కరు అనారోగ్యంతో మరణించరాదని భావించి నిరాశ్రయులైన రోగులకు ఆప్తుడిగా మారి సుమారు 70 మంది పైగా రోగులకు దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు పరిగి వేణుగోపాలరావు.

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ట్రస్టు ముద్ర...

ప్రభుత్వ కార్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు చేయూత అందించారు దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిగి వేణుగోపాలరావు. గత కొన్ని ఏళ్ళుగా కార్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు కార్యాలయం వద్ద వాహనాలు ఏర్పాటు చేయడంతో వారికి అనుగుణంగా షెడ్ ఏర్పాటు చేసి అర్జీదారులు కూర్చొనేందుకు దిమ్మలను ఏర్పాటు చేశారు. కార్యాలయానికి సీసీ కెమెరా లు అందించారు.

ఆలయాల పునరుద్ధరణకు ముందడుగు...

మన సంస్కృతి సంప్రదాయాలు ఆలయాల పునరుద్ధరణకు సూచికలు అని గ్రహించిన పరిగి వేణుగోపాలరావు ఆలయాల నిర్మాణాలకు తన వంతు చేయూతనిచ్చారు. ఇందులో భాగంగా పరిగి మండల కేంద్రంలో అతి పురాతన దేవాలయమైన వీరాంజనేయ స్వామి గోపుర నిర్మాణానికి గాను లక్ష రూపాయలతో పాటు, రామ మందిర నిర్మాణానికి రూ.1,11,116 ఆలయ కమిటీ ట్రస్టులకు అందించారు. ముల్లమోత్కుపల్లి ఆలయ నిర్మాణానికి రూ 30, 000ల ఖర్చుతో గేటు ఏర్పాటు చేయించారు. ప్రతి ఏడాది పరిగి మండల కేంద్రంలో కన్నుల పండుగగా నిర్వహించే సుబ్రమణ్య షష్ఠి పండుగను సొంత ఖర్చులతో గ్రామస్తుల సహకారంతో నిర్వహించడం ఆనవాయితీగా చేసుకున్నారు.

ట్రస్టు సేవలు ఆదర్శనీయం

ఎంతోమంది వ్యక్తులు పుడుతుంటారు, మరణిస్తారు కానీ వారు చేసే సేవా కార్యక్రమాలు, సేవ చేసిన వ్యక్తి ఎప్పటికీ గుర్తుండి పోతారు. అలా గుర్తుండిపోయే వ్యక్తులలో



దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాల్ రావు ఒకరు. మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన సేవలు ఆదర్శనీయం ప్రధానంగా విద్య, ఆరోగ్యం, క్రీడలు దృష్టిలో పెట్టుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరిగి మండలానికి మంచి పేరు తీసుకురావాలని పరితపించే వ్యక్తి పరిగి వేణుగోపాలరావు. అలాంటి వ్యక్తి తమ గ్రామానికి చెందిన కావడం మండల ప్రజలకు గర్వకారణం.

సూర్యనారాయణ,
మాజీ జెడ్పిటిసి

సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం

మండలంలో దివ్య ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం. మండలంలో నేను పనిచేసిన సమయం కరోనా విజృంభించిన సమయం.



అలాంటి సమయంలో మండల ప్రజల కోసం పరిగి వేణుగోపాల్‌రావు చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేం.ఉదుత్ తుఫాను సమయంలో మండల వ్యాప్తంగా ఎన్నో ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్న సమయంలో ప్రతి ఇంటిని ఆయన సందర్శించి వారికి అవసరమైన నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో అర్జీదారులకు అనుకూలంగా సిమెంట్ దిమ్మెలు, పార్కింగ్ షెడ్, కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల కార్యాలయానికి అవి ఎంతో ఉపయోగకరంగా మారాయి.

సౌజన్యలక్ష్మి,
తహశీల్దార్

సొంత ప్రాంత అభివృద్ధికి సేవాకార్యక్రమాలు

పుట్టిన ఊరిలోనే నాకంటూ గుర్తింపు సంపాదించుకొని నిరుపేదలకు సేవ చేయాలనే సంకల్పంతో పరిగిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. గ్రామీణ ప్రాంతాలలో



ఎంతోమంది గర్భిణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతో వ్యయ ప్రయాసలతో వైద్య పరీక్షల కోసం వస్తుంటారు. వారు ఆకలితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ప్రతి గర్భిణికి పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందిస్తున్నాము. అదే కాకుండా పేద క్రీడాకారుల ఉత్తమ భవిష్యత్తు కోసం తమ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలు అందించడమే కాకుండా వారికి అవసరమైన ఆర్థిక సాయం ట్రస్టు ద్వారా చేశాం. మున్ముందు కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం.

పరిగి వేణుగోపాలరావు
దివ్య ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్



ఆస్పత్రిలో గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం



క్రీడాకారులతో పరిగి వేణుగోపాలరావు



పరిగి వేణుగోపాలరావును సన్మానిస్తున్న నాయకులు, అధికారులు, తదితరులు

పెను'కొండ'ంత అభివృద్ధి చేస్తాం

పెనుకొండ అభివృద్ధిపై పూర్తి స్థాయి స్పష్టమైన ప్రనాళికతో ముందుకు వెళ్తున్నాం. ఎమ్మెల్యేగా మొదటి సారి గెలిచిన తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి పదవిని ఇచ్చి గుర్తించారు. దీంతో నాపై బాధ్యత మరింత పెరిగింది. పెనుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తూనే తన శాఖల పరిధి ద్వారా ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేస్తాను. రానున్న ఐదేళ్ల కాలంలో పెను'కొండ'ంత అభివృద్ధిని చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధిలో ముందుకు నడుపుతాం.' అని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత,జౌళి శాఖమంత్రి సవితమ్మ తెలిపారు. ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను ఆమె వెల్లడించారు.

ప్రజాశక్తి-పెనుకొండ



◆ చేనేతకు పూర్వవైభవం తీసువస్తాం

◆ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

◆ రాయల ఉత్సవాలను నిర్వహిస్తాం

◆ ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత,జౌళి శాఖమంత్రి సవిత

ప్ర:మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా విజయంసాధించి నాలుగు శాఖలకు మంత్రిగా ఉన్నారు. మీశాఖలకు సంబంధించి అభివృద్ధిపై ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్లుతున్నారు.

మంత్రి : గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలకు పెద్ద పీటవేసింది. బీసీ రెసిడెన్షియల్ భవనాలు నిర్మించింది. చంద్రబాబు హయాంలో బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు, హస్టళ్లు నిర్మించారు. అసంపూర్తిగా ఉన్న భవనాలను వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. కూటమి అధికారం చేపట్టిన తర్వాత ప్రక్షాళన మొదలు పెట్టాం. విద్యార్థులకు అవరమైన విద్యను అందిస్తున్నాం. అన్ని జిల్లాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసాం. ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవనం ఏర్పాటుకు 2014-19లో స్థలాలు, నిధులు కేటాయించింది. వైసిపి అధికారం చేపట్టిన తర్వాత వాటి ఊసే లేకుండా చేశారు. ఎన్టీఆర్ బీసీ ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. చంద్రబాబు నాయడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయిలో నిధులు ఇచ్చాం. వైసిపి ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా చేసింది. ప్రస్తుతం బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. జనాభా దామాష ప్రకారం నిధులు కేటాయిస్తాం. బీసీలకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా ఉంటాం. గతంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించినట్లు తిరిగి ఆపథకాన్ని అమలు చేస్తున్నాం.

ప్ర: ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేనేతలు అధికంగా ఉన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

మంత్రి : చేనేతలకు అన్ని విధాలుగా ఆదుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. ఆదరణ పథకం కింద పనిముట్లు, మగ్గం అవసరమైన ముడిసరకు సబ్సిడీ ఇచ్చాం. మార్కెటింగ్ సదుపాయం ఏర్పాటు చేశాం. వైసిపి ప్రభుత్వంలో కేవలం నేతన్న నేస్తం పథకం అమలు చేసింది. అందులో చేనేత కార్మికులకు ఇవ్వకుండా వైసిపి కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారు. 85వేల మందికి నేతన్న నేస్తం ఇచ్చామన్నారు. అందులో 30వేలకు పైగా అనర్హులకు ఇచ్చారు. సరైన ఆదరణ లేక చేనేతలు ఈ 5 ఏళ్లల్లో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఉపాధి లేక వలసలు వెళ్లారు. మళ్లీ చేనేతలకు పూర్వ వైభవం తీసువస్తాం. టెక్స్‌టైల్స్‌పార్కులు ఏర్పాటు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తాం. 100 యూనిట్లు వరకూ ఉచిత కరెంటు అందిస్తున్నాం.

ప్ర: చేనేత బోగస్ సోసైటీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

మంత్రి: బోగస్ సోసైటీలపై చర్యలకు రంగం సిద్ధం చేశాం. అధికారులు బోగస్ సోసైటీల గుర్తింపు పని ఉన్నారు. ప్రక్షళన చేసి చేనేతలకు కచ్చితంగా న్యాయం చేస్తాం.

ప్ర : గత ప్రభుత్వంలో చేనేత కార్మికుల గుర్తింపు కార్డుల జారీ ప్రుయి సక్రమంగా జరగలేదని తెలుస్తోంది. ప్రస్తుతం వీటి జారీకి చర్యలు తీసుకుంటున్నారా?

మంత్రి: ఈవిషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి చేనేత కార్మికులు అందరికీ గుర్తింపు కార్డులు అందేలా చర్యలు తీసుకుంటాం.

ప్ర: పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు.

మంత్రి : పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేశాం. నియోజకవర్గంలో అన్ని చెరువులకూ నీళ్ల అందిస్తాం. బాలికల రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు, ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తాం. డ్రెయినేజీలను ఏర్పాటు చేస్తాం. చెరువుల అభివృద్ధి చేసి నీటితో నింపుతాం. గ్రామీణ దారుల అభివృద్ధి చేస్తాం.

ప్ర: గత ప్రభుత్వం హయాంలో పెనుకొండ నగర పంచాయతీ పాలన గాడితప్పిందని విమర్శలున్నాయి. ప్రక్షాళనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

మంత్రి : నగరపంచాయతీలో ఎక్కడా కూడా అవినీతి లేకుండా చేస్తాం. గతంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం.

ప్ర: రాయల ఉత్సవాలను తిరిగి నిర్వహిస్తారా?

మంత్రి : గత ప్రభుత్వం మరిచిపోయిన రాయల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం. మునిపెన్నడూ జరగని విధంగా ఉత్సవాలు నిర్వహించి రాయల పాలనను ప్రజలకు గుర్తుకు తెస్తాం.

ప్ర: పెనుకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తారా?

మంత్రి : 2014-19లో టిడిపి ప్రభుత్వంలో కొండపైకి రోడ్డు నిర్మాణం కోసం రూ.14కోట్లు మంజూరు చేసింది. ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి స్థలం కేటాయింపు చేసింది. వైసిపి ప్రభుత్వంలో కొండ రోడ్డు నిర్మాణం మాత్రమే పూర్తి చేసింది. పెనుకొండను పర్యాటక హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారు. కొండపై 108 అడుగుల లక్ష్మినరసింహస్వామి విగ్రహం ఏర్పాటుకు ఇస్కాన్ సంస్థ ముందుకు వచ్చింది. కొండపై లక్ష్మినరసింహస్వామి దేవాలయం పునర్ధరించి పెనుకొండను పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తాం.

ప్ర: అన్న క్యాంటీన్‌ద్వారా పేదలకు రూ.5కే భోజనం పెట్టుతున్నారు. ఇలాగే కొనసాగిస్తారా?

మంత్రి : పేదలకు అన్న పెట్టడంలో ఉన్న సంతోషం ఎక్కడా లేదు. వందకు వంద శాతం అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తాను. పేదలకు అన్నం పెడితే ఓర్వలేని మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అన్న క్యాంటీన్లను తొలగించారు. చంద్రబాబు నాయుడు తిరిగి అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు కడుపు నిండా అన్న పెట్టుతున్నారు.

ప్ర : కార్యకర్తల సంక్షేమం కోసం ఎలాంటి భరోసా ఇస్తారు.?

మంత్రి : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ. ఏ పార్టీకి లేని విధంగా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల బలం ఉంది. నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. వారికి అన్ని విధాలుగా పార్టీ, నాయకులు, అండగా ఉంటాం.

పారిశ్రామిక ప్రగతికి చిహ్నం కియా..!

గతంలో పెనుకొండ అనగానే ఫ్యాక్షన్ గడ్డగా ముద్ర ఉండేది. ఇక్కడి రాజకీయ ఆధిపత్య పోరుతో ఈ ప్రాంతానికి నెత్తుటి మరక అంటుకుంది. అలాంటి ప్రాంతంలో అంతర్జాతీయ పరిశ్రమ ఏర్పాటు అయ్యింది. ఊహకందని రీతిలో భారీ పరిశ్రమ పెనుకొండ మకుటాన వచ్చి చేరింది. కార్ల పరిశ్రమలో దిగ్గజ పరిశ్రమగా గుర్తింపు తెచ్చుకున్న కియా పెనుకొండలో ఓ పరిశ్రమను ఏర్పాటు చేసింది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం సహకారంతో అనుకున్న సమయానికి పరిశ్రమను పూర్తి చేసి, కార్ల తయారీని ప్రారంభించింది. ప్రస్తుతం పరిశ్రమలో వేలాది మంది స్థానిక, స్థానికేతరులు ఉపాధి పొందుతున్నారు.



◆ పెనుకొండకు తలమానికంలా పరిశ్రమ

◆ కియా రాకతో ఆ ప్రాంతానికి మరింత గుర్తింపు

◆ వేల మందికి ఉపాధి

ప్రజాశక్తి-పెనుకొండ

ఉమ్మడి అనంతపురం జిల్లా అనగానే కరువు జిల్లాగా పేరుంది. వ్యవసాయం తప్పా ఇక్కడి ప్రజలకు వేరే ఏమీ తెలియదు. వర్షాభావం, సాగునీటి వనరులు తక్కువగా ఉన్న నేపథ్యంలో వ్యవసాయం నిత్యం జూదంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయాన్ని వదిలేసి చాలా మంది ఉపాధి కోసం బెంగుళూరు, చెన్నై, కేరళ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు వలస వెళ్లారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు స్థానికంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేలా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో పెనుకొండలో కియా పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ గ్రూప్‌నకు కియా అనుబంధ సంస్థగా కియా ఉంది. పెనుకొండ సమీపంలోని ఈ ప్లాంట్ కోసం రూ.13,500 కోట్లు వెచ్చించింది. దీని ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 11 వేల మందికి ఉపాధి లభిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్లాంట్‌లో ఏడాదికి 3 లక్షల కార్లు తయారవుతాయి. కియా సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా 14 ఉత్పత్తి కేంద్రాలు ఉండగా, పెనుకొండలో ఏర్పాటు చేసినది 15 ప్లాంట్. భారత్ దేశంలో తొలి కియా పరిశ్రమ ఇదే కావడం విశేషం.


మారిన రూపురేఖలు.. యువతకు ఉపాధి

కియా పరిశ్రమ ఏర్పాటుతో పెనుకొండ ప్రాంతం రూపురేఖలు మారాయి. కియా పరిశ్రమ చుట్టూ భూములకు విలువ పెరిగాయి. అక్కడ చిన్నచిన్న పరిశ్రమలూ వచ్చాయి. సమీప గ్రామాల్లో పెద్దపెద్ద భవనాలు వెలిశాయి. కియా ప్రాంతం అంతా పెద్దపెద్ద పట్టణ, నగర వాతావరణాన్ని తలపించేలా ఉంటుంది. జాతీయ రహదారికి ఆనుకుని గోరంట్ల మండల పరిధి వరకు భవనాలు, హోటళ్లు వెలిశాయి. కియా వద్ద సూపర్ మార్కెట్లు కూడా వెలిశాయి. ఇక కియా కార్ల పరిశ్రమ, వాటికి అనుబంధంగా సోమందేపల్లి, గోరంట్ల మండలాల్లో 15కు పైగా చిన్న పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఆయా మండలాల్లోని అన్ని పల్లెల యువతకు ఈ పరిశ్రమల్లో ఉపాధి లభిస్తోంది. ఇందులో కొందరు రోజువారీ కూలి, మరికొందరు నెలవారీ వేతనం మీద పనులకు వెళ్తున్నారు.


ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతీక్షణం ప్రజా సమస్యలపై స్పందిస్తూ..
ఆర్థిక, శ్రామిక వర్గ ప్రజల పక్షపాతిగా
ముందుకు సాగుతూ 44వ వసంతంలోకి అడుగిడుతున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు ఆర్థికశాఖ తరుపున
మా హార్థిక శుభాకాంక్షలు తెలుపుతూ..మీ
సత్యనారాయణ,
లేబర్ ఆఫీసర్,
కార్మికశాఖ, పెనుకొండ


ప్రజాశక్తి దిన పత్రిక 44వ వార్షికోత్సవం
సందర్భంగా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...
గోపాల్
బి.సి.హాస్టల్ వార్డెన్, గోరంట్ల.


ప్రజాశక్తి దిన పత్రిక 44వ వార్షికోత్సవం
సందర్భంగా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...
ఎన్. క్రిష్ణ శ్రీనివాస్
ఎ.ఇ. ట్రాన్స్‌కో డిపార్ట్ మెంట్,
గోరంట్ల.


ప్రజాశక్తికి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
44వ ప్రజాశక్తి దిన పత్రికకు,
వార్షికోత్సవ శుభాకాంక్షలు..
అలాగే నాయకులకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...
ఫిరోజ్ బాషా
పెనుకొండ నియోజకవర్గం
మైనార్టీ ప్రధాన కార్యదర్శి,
మల్లాపల్లి, గోరంట్ల


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అన్ని వర్గాల ప్రజల అభిరాభిమానాలు చురుగుంటూ..44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న "ప్రజాశక్తి" దిన పత్రికకు, తెలుగుదేశం నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు శుభాకాంక్షలు.
శ్రీరాములు యాదవ్
టిడిపి పట్టణ కన్వీనర్, పెనుకొండ
సూర్య నారాయణ, మాజీ సర్పంచ్
గుట్టూరు, పెనుకొండ


ప్రజాశక్తికి 44వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం
కథనాలు ప్రచురిస్తూ.. ప్రజల మన్నలు పొందుతూ
ఆర్థిక, శ్రామిక వర్గ ప్రజల పక్షపాతిగా
44వ వార్షికోత్సవ జరుపుకుంటున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ..
షేక్ షౌకత్
మైనార్టీ నాయకులు,
శ్రీ సత్యసాయి జిల్లా వాణిజ్య విభాగపు జనరల్
సెక్రటరీ, పెనుకొండ


ప్రజాశక్తికి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ చేతన్
శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్
అక్షరమే ఆయుధంగా ప్రజా
సమస్యలపై పోరాడుతూ ప్రజా
అభిప్రాయాలను ప్రచురిస్తూ
43 వసంతాలు పూర్తి
చేసుకొని 44వ వసంతంలోకి
అడుగు పెడుతున్న
శుభసందర్భంగా ప్రజాశక్తి
యాజమాన్యానికి, సిబ్బందికి
ఇవే మా హృదయపూర్వక
శుభాకాంక్షలు.
హెచ్. నాగరాజు
లైబ్రరీ, రొద్దం మండలం.


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అన్ని వర్గాల ప్రజల అదరాభి మానాలు చురగొంటూ 44వ వసంతంలోకి అడుగు పెట్టిన
"ప్రజాశక్తి" దిన పత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ..
-:సాంకేతిక సహాయకులు:-
వి.రామ్మోహన్ రెడ్డి
వి.ప్రతాప్ రెడ్డి
ఎమ్.రామ్మోహన్
యు.సురేష్
ఎస్.సంతోష్ నాయక్
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
44వ వార్షికోత్సవం
జయమ్మ (APO)
జాతీయ గ్రామీణ ఉపాధి హామ పథకం,
పెనుకొండ


శ్రీ పద్మసాయి విద్యాలయ
SREE PADMASAI VIDYALAYA KODIGENAHALLI, PARIGI (M)
శాసనకోట రోడ్, కొడిగెనహళ్ళి, పరిగి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
సెల్: 7780426065, 9398660061, 9052656389
విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభవార్త!
ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టతరమైన
మీ పిల్లలు చదువును, అనుభవజ్ఞులైన
ఉపాధ్యాయుల బోధనచేత,
సులభతరమైన టెక్నిక్స్ చే
సులభతరం చేసి వారి బంగారు
భవితకు బాటలు వేయడానికి
మేమున్నాము.
.. వంటి వాటికి మా ఉపాధ్యాయులచే
రూపొందించబడిన ప్రింటెడ్ మెటీరి
యల్‌తో మరియు గ్రాండ్ టెస్ట్
పేపర్స్‌తో ప్రణాళికాబద్ధంగా శిక్షణ
ఇస్తున్నాము.
Digital Class Rooms
Study Hours
Clean Toilets & Wash areas
Delicious Tasty Food
ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
24 hours Hot Water Facility
బాల బాలికలకు
ప్రత్యేకమైన హాస్టల్ వసతి కలదు.
K. Sreedhar
Correspondent


ప్రజాశక్తి 44 వ వార్షికోత్సవం
మా కస్టమర్లకు,శ్రేయోభిలాషులకు, ప్రజాశక్తి పాఠకులకు,
పాత్రికేయులకు, సిబ్బందికి, అభిమానులకు
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పరిగి వేణుగోపాల్ రావ్
MBA, LLB.,
ప్రొ॥ తిరుమల నగర్, పరిగి
Divya